మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట



# రోడ్డు భద్రత మసోత్సవాలను విజయవంతం చేస్తాం

- అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తాం : వీసీలో మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్ర బోయి, వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి, నారాయణపేట కలెక్టర్ సిక్తా పట్నాయక్, గద్వాల కలెక్టర్ బి. ఎం. సంతోష్
- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో వీడియో కాన్ఫరెన్స్



వీసీలో మాట్లాడుతున్న రాష్ట్ర బీసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, వనపర్తి ప్రతినిధి, నారాయణపేట టౌన్, గద్వాల జనవరి 4, ప్రభాతవార్త:** జనవరి ఒకటి నుండి నెలరోజుల పాటు నిర్వహిస్తున్న రోడ్డు భద్రత మాసోత్సవాన్నీ విజయవంతం చేసేందుకు మహబూబ్‌నగర్ జిల్లాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ విజయెందిరబోయి రాష్ట్ర రవాణా, బి.సి. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు తెలిపారు. రోడ్డు భద్రత మాసోత్సవ నిర్వహణపై శనివారం రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర రవాణా శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ లు హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, రవాణా శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లాలో రోడ్డు భద్రత మాసోత్సవంపై ప్రజలకు అవగాహన కల్పించే నిమిత్తం చేపడుతున్న కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ మంత్రికి వివరిస్తూ రోడ్డు భద్రత మాసోత్సవానికి సంబంధించి జిల్లాలో రవాణా శాఖ, అర్టీసి, విద్యా శాఖలు, పోలీస్ శాఖల ద్వారా సమన్వయంతో వివిధ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాలో వాహనదారులు, ప్రజలు, రోడ్డు ప్రమాదాలకు గురికాకుండ జిల్లా మంత్రితో పాటు, ఇతర ప్రజా ప్రతినిధులు అందరినీ సమన్వయం చేసుకొని జిల్లా, మండల స్థాయిలలో పెద్ద ఎత్తున అవగాహన ర్యాలీలను నిర్వహిస్తామని తెలిపారు. జిల్లా కేంద్రంలో పంచవటి ఉన్నత పాఠశాల, జడ్చర్లలో స్వామి నారాయణ గురుకులఉన్నత పాఠశాలలో రోడ్డుభద్రతకు సంబంధించి అవేర్నెస్ పార్కును ఏర్పాటు చేయుటకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. జిల్లాలో జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులపై బ్లాక్ స్పాట్ లను గుర్తించి రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖల ద్వారా అవసరమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో ఈ నెల 7,8,9 తేదీల్లో జడ్చర్ల పోలేపల్లి సెజ్ ఎస్‌కెబియం ఇంటర్నేషనల్ పాఠశాలలో రాష్ట్ర స్థాయి విద్యా, వైజ్ఞానిక ఇన్స్పైర్ సైన్స్ ఎగ్జిబిషన్ సందర్భంగా రవాణా, నేషనల్ హైవే, అర్.టి.సి తదితర శాఖల ద్వారా అవగాహన కలిగించేలా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. అంతకుముందు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రోడ్డు భద్రత మహోత్సవం పై మాట్లాడుతూ గతంలో రోడ్డు భద్రత వారోత్సవాలు జరిగేవని, కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రత ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని వారోత్సవాలకు బదులుగా మాసోత్సవాలు నిర్వహించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. రోడ్డు భద్రత మహోత్సవంలో అన్ని శాఖలను భాగస్వామ్యం చేయాలని, జిల్లాస్థాయి మొదలుకొని గ్రామస్థాయి వరకు అందరికీ రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని, అన్ని పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని, చిన్నప్పటినుండి పిల్లల్లో అవగాహన కల్పించడం వల్ల ప్రమాదాలు తగ్గుతాయని అన్నారు. మండల కేంద్రాలతో పాటు, జిల్లా కేంద్రాలలోరోడ్డు భద్రతపై ర్యాలీలు నిర్వహించాలని, పాఠశాలల పిల్లలకు వివిధ పోటీలు నిర్వహించాలని, అలాగే పోస్టర్లు, బ్యానర్ల ద్వారా ప్రచారం కల్పించాలని అన్నారు. జాతీయ రహదారులపైబ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి ప్రమాదాలను నివారించేందుకు చర్యలు చేపట్టాలని, రోడ్లపై ప్రమాదాలు సంభవించకుండా డ్రైవర్లతోపాటు, 2 వీలర్, 4 వీలర్ అన్ని వాహనదారులకు అవగాహన కార్యక్రమాలను చేపట్టాలన్నారు. రోడ్డు భద్రత, అలాగే రోడ్డు ప్రమాదాలను నివరించడాన్ని సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు తీసుకోవాలని అన్నారు. ఎవరైనా రహదారి భద్రతకు సంబంధించిన నియమాలను ఉల్లంఘిస్తే అవసరమైతే వారి లైసెన్సులను రద్దు చేసేలా నియమాలను తీసుకొస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. అనంతరం మంత్రి సంక్షేమ హాస్టళ్ళు, రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులకు అమలు చేస్తున్న కార్యక్రమాలపై మాట్లాడుతూ అన్ని సంక్షేమ హాస్టళ్ళు, స్కూల్లలో రాష్ట్ర ప్రభుత్వం కొత్త మెనూను అమలు చేస్తున్నదని, జాయింట్ కలెక్టర్ల కు ఈ బాధ్యతను అప్పగించడం జరిగిందని, అందువల్ల అధికారులు తరచూ హాస్టల్ లను తనిఖీ చేసి భోజనం, నాణ్యత, సరుకులు వంటివి తనిఖీ చేయాలని చెప్పారు. మహిళా ప్రయాణికులు ఎక్కువగా –మిగతా4లో..



విడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్లు, అధికారులు

# బాలికల హాస్టల్లో కెమెరాల కలకలం

- రంగంలోకి దిగిన కలెక్టర్, ఎస్పీ
- కెమెరా పెట్టిన విద్యార్థి అరెస్ట్
- మహబూబ్‌నగర్ పాలిటెక్నిక్ కళాశాల బాలికల హాస్టల్ వద్ద ఘటన



కళాశాలను సందర్శిస్తున్న కలెక్టర్ ఎస్పీ

**మహబూబ్‌నగర్ బ్యూరో జనవరి 4 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ పాలిటెక్నిక్ కళాశాల బాలికల హాస్టల్లో కెమెరాలు పెట్టారని తెలుసుకున్న విద్యార్థులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. హాస్టల్ బాత్రూం వద్ద ఓ యువకుడు కెమెరాలు పెట్టినట్లు విద్యార్థినులు గుర్తించారు. ఈ మేరకు విషయాన్ని ఉపాధ్యాయులకు తెలియజేశారు. విషయం బయటకు తెలియకుండా ప్రయత్నించారు. కానీ హాస్టల్ విద్యార్థినుల ద్వారా విషయం తెలుసుకున్న ఏబీవీపీ విద్యార్థి సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాలిటెక్నిక్ కళాశాల వద్దకు చేరుకొని ధర్నా నిర్వహించారు. ఇంత జరుగుతున్నా కళాశాల అధికారులు యంత్రాంగం ఎందుకు పట్టించుకోవడంలేదని ఆందోళన చేపట్టారు. వెంటనే పోలీసులు రంగంలోకి దిగడంతో విద్యార్థి సంఘాల నాయకులు వాగ్వాదానికి దిగారు. నిందితుడిని తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. దీంతో కళాశాల వద్ద ఉద్రిక్త పరిస్థితి నెలకొన్నది. ఈ మేరకు పోలీసులు విచారణ చేపట్టి అనుమానితుడిని అరెస్టు చేశారు.

**కలెక్టర్, ఎస్పీ సందర్శన:** ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో బాలికల బాత్ రూంలో సెల్ ఫోన్ కెమెరా పెట్టిన సంఘటన పై జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్పీ జానకి కళాశాలను సందర్శించారు. ప్రిన్సిపాల్, విద్యార్థినులతో మాట్లాడారు. సంఘటనపై ప్రిన్సిపాల్ పోలీస్‌శాఖ షీటీమ్‌కు సమాచారం అందించడంతో కెమెరా పెట్టిన విద్యార్థిని అరెస్టు చేశారని, విద్యార్థుల భద్రతకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలనిసూచించారు. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే కఠిన చర్యలు ఉంటాయని కళాశాల యంత్రాంగాన్ని హెచ్చరించారు.

# అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

- అధికారులకు దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్ ఆదేశం

**భూత్పూర్, జనవరి4, ప్రభాతవార్త:** అధికారులు తమ శాఖల పరిధిలోని క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటిస్తూ సమస్యల్ని సాధ్యమైనంత వరకు అక్కడిక్కడే పరిష్కరించాలని, సమస్యలు తమపరిధి దాటితే జిల్లా ఉన్నతాధికారులకు నివేదించాలని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) అధికారులను ఆదేశించారు. శనివారం భూత్పూర్‌లోని మిని ఇండోర్ స్టేడియంలో మండలంలోని వివిధ గ్రామాల సమస్యలు పరిష్కరించే దిశగా మండల వివిధ అధికారులతో కలిసి ఏర్పాటు చేసిన మండల సమీక్షా సమావేశానికి ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరై ఆయా గ్రామాల సమస్యల్ని ప్రజలు, ప్రజాప్రతినిధులు సమీక్షలో అధికారుల సమక్షంలో ఎమ్మెల్యే జీఎంఆర్ దృష్టికి తీసుకు వచ్చారు. సమీక్షలో ఎమ్మెల్యే జీఎంఆర్ గ్రామాల వారీగా సమీక్షిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ సమస్యలు పరిష్కారంలో అధికారులు సమన్వయంతో పనిచేసే ప్రభుత్వానికి మంచిపేరు తేవాలని, సాధ్యమైనంత వరకు సమస్యల్ని అక్కడిక్కడే పరిష్కరించాలని సూచించారు. భట్టుపల్లిలో కొందరు చెర్వు కట్టను తవ్వి కబ్జా చేసుకున్నారని భట్టుపల్లి గ్రామస్తులు ఎమ్మెల్యే జీఎంఆర్ దృష్టికి తేగా కబ్జా కోరులపై కిమనల్ కేసులుపెట్టాలని సూచించారు. తమ గ్రామానికి బస్సు సౌకర్యం లేదని, స్కూల్ పిల్లలు, సామాన్యులు మూడు కిలోమీటర్లు నడిచిరావడానికి చాల అవస్థలు పడుతున్నారని తెలిపారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత ఆర్టీసీ అధికారుల దృష్టికి వెళ్లి బస్సు సౌకర్యంకల్పించేందుకు కృషిచేస్తామన్నారు. భట్టుపల్లి తండాలో ప్రభుత్వ పాఠశాల లేదని ఇక్కడి నుంచి దాదాపు 50మంది పిల్లలు చదువుల కోసం ఇతర పాఠశాలల్ని ఆశ్రయిస్తున్నారని తండావాసులు ఎమ్మెల్యే జీఎంఆర్ దృష్టికి తీసుకురాగా, స్పందించిన ఎమ్మెల్యే పాఠశాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని సంబంధిత ఎంపీడీఓ ఏఈలకు సూచించారు. పాత, కొత్త కప్పెట గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని ఆయా గ్రామస్తులు ఎమ్మెల్యే జీఎంఆర్ దృష్టికి తీసుకు వెళ్లారు. చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే ఆయా గ్రామాల ప్రజలు –మిగతా4లో..



కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

# పాఠశాల భవన పునరుద్ధరణ

**కొల్లాపూర్, జనవరి 4 ప్రభాతవార్త:** మండల పరిధిలోని సింగోటం గ్రామంలో శిథిలావస్థకు చేరుకున్న పాఠశాల భవనాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు నిధులతో మరమ్మతులు చేపట్టి ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. కొల్లాపూర్ నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా పెట్టుకుని గెలిచిన మరుక్షణమే తమ నిధులన్ని కూడా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కేటాయిస్తానని తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, టూరిజం, సాంస్కృతిక, పురావస్తు శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు 8పాఠశాలలను దత్తత తీసుకొని అభివృద్ధి పరుస్తున్నారు. దానిలో భాగంగా కొల్లాపూర్ మండల పరిధిలోని సింగోటం గ్రామ ప్రభుత్వ హైస్కూల్ మరియు –మిగతా4లో..



ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న పాఠశాల భవనం

# ఒత్తిడిని అధిగమించాలి

- పోలీసు విధులు సవాళ్లతో కూడుకున్నవి
- వ్యక్తిగత జీవితాన్ని ఉద్యోగాన్ని బ్యాలెన్స్ చేయాలి
- మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి ధరావత్
- సైకాలజిస్ట్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో పోలీసులకు సెమినార్



మాట్లాడుతున్న ఎస్పీ జానకి ధరావత్

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 4 ప్రభాతవార్త:** పోలీస్ డ్యూటీ ఎన్నో సవాళ్లు, ఒత్తిడితో కూడుకున్నదని వాటిని అధిగమించినప్పుడే తమ విధులు సమర్ధవంతంగా నిర్వహిస్తామని ఎస్పీ జానకి ధరావత్ సూచించారు. మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు సిబ్బందికి విధి నిర్వహణలో, వ్యక్తిగత జీవితంలో ఒత్తిడిని (స్ట్రెస్ మేనేజ్‌మెంట్) అధిగమించడం కోసం జడ్చర్లలోనీ జిల్లా పోలీసు శిక్షణా కేంద్రంలో సైకాలజిస్ట్ డా.పి. లక్ష్మణ్‌చే ప్రత్యేకంగా సెమినార్ ను ఎస్పీ జానకి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు విధులు సవాళ్లతో కూడినవని, ప్రజా రక్షణ కోసం సిబ్బంది నిరంతరం శ్రమిస్తున్నారని ప్రశంసించారు. ఒత్తిడిని అదుపులో పెట్టడం ద్వారా వ్యక్తిగత ఆరోగ్యం మెరుగుపడుతుందనీ, పనితీరు కూడా మెరుగుపడుతుందన్నారు. పోలీసు కుటుంబాలకు కూడా మానసిక ప్రశాంతత ఎంతో అవసరమని, వ్యక్తిగత జీవితం మరియు ఉద్యోగం మధ్య సమతుల్యత సాధించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని చెప్పారు. ఈ సందర్భంగా సైకాలజిస్ట్ డా. పి. లక్ష్మణ్ మార్గదర్శకంతో పోలీసు సిబ్బందికి ఒత్తిడి నిర్వహణ (స్ట్రెస్ మేనేజ్‌మెంట్) పై పలు అంశాలు వివరిస్తూ, ఆయా ధ్యాన పద్ధతులు, పనిలో సమతుల్యత నిర్వహణ గురించి వివరించారు. ఒత్తిడిని సమర్థంగా ఎదుర్కొనే పద్ధతులు, అలాగే దైనందిన జీవితంలో ధ్యానం, యోగా, మరియు మెదడుకు విశ్రాంతి కల్పించే ఉపాయాలను వివరించారు. ప్రాక్టికల్ సెషన్ ద్వారాకొన్ని మెడిటేషన్ టెక్నిక్స్, శ్వాస నియంత్రణ (బ్రీతింగ్ టెక్నిక్స్) పాటించడం ఎంత ముఖ్యమో వివరించారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా –మిగతా4లో..

### ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు ఇవ్వాల్సిన సీఎంఆర్ ధాన్యాన్ని

# రైస్ మిల్లర్లు వెంటనే పూర్తి చేయాలి: అదనపు కలెక్టర్



రైస్ మిల్లర్లతో భేటీలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ జీ వెంకటేశ్వర్లు

**వనపర్తి ప్రతినిధి జనవరి 4 ప్రభాతవార్త:** 2023-24 రబీ, 2024-25 ఖరీఫ్ సీజన్లకు సంబంధించి ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు ఇవ్వాల్సిన సీఎంఆర్ ధాన్యాన్ని రైస్ మిల్లర్లు వెంటనే పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ వెంకటేశ్వర్లు ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సీఎంఆర్ ధాన్యం విషయంపై రైస్ మిల్లర్లతో అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 2023-24 రబీ సీజన్‌కు సంబంధించి ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు ఇవ్వాల్సిన సీఎంఆర్ ధాన్యాన్ని జనవరి 25 లోపు పూర్తిచేయాలని ఆదేశించారు. అదే విధంగా 2024-25 ఖరీఫ్ సీజన్ కు సంబంధించి సివిల్ సప్లై కార్పొరేషన్ కు ఇవ్వాల్సిన సీఎంఆర్ ధాన్యాన్నికూడా రైస్‌మిల్లర్లు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్దేశిత గడువులోపు మిల్లర్లు ధాన్యాన్ని అప్పగించకపోతే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. మిల్లర్లు నిర్లక్ష్య ధోరణి వీడి సీఎంఆర్ ధాన్యాన్ని అప్పగించి చట్టపరమైన చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. ఇంకా చాలామంది మిల్లర్లు ఎంత చెప్పినా బ్యాంకు గ్యారంటీలు ఇవ్వడం లేదని, అదే ధోరణి కొనసాగితే ధాన్యాన్ని ఇతరులకు షిఫ్టింగ్ చేయడానికి వెనుకాడబోమని తెలిపారు. సమావేశంలో సివిల్ సప్లై అధికారి కాశీ విశ్వనాథ్, సివిల్ సప్లై డిఎం రమేష్, రైస్ మిల్లర్ అసోసియేషన్ నాయకులు, సభ్యులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నెట్టెంపాడు ప్రాజెక్టు పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలి

- అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు
- 99,100 ప్యాకేజీ కాల్వలను పరిశీలించిన ఎమ్మెల్యే

**ఇటిక్యాల, జనవరి4 ప్రభాతవార్త:** నెట్టెంపాడు ప్రాజెక్టు పరిధిలోని 99.100. ప్యాకేజీ కాల్వ పనులను శనివారం అల్లంపూర్ ఎమ్మెల్యేవిజయుడు పరిశీలించారు. ప్యాకేజీ పరిధిలోని చాగాపురం, షాబాద్, బుడ్డారెడ్డిపల్లి. శనగపల్లి గ్రామాలలోనీ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు 99వ, 100 వ, విస్తరణ పనులను పరిశీలించి ఖరిఫ్ నాటికి సాగునీరు అందించాలని, మల్లెందొడ్డి గ్రామం దగ్గర 106ప్యాకేజీ డిస్ట్రిబ్యూటర్ కాలువలో పేరుకు పోయిన సిల్ట్ పనులు పూర్తి చేసి, తూములకు షటర్స్ ఏర్పాటు చేసి తాటికుంట లింకు కెనాల్ ఏర్పాటు చేస్తే చివరి ఆయకట్టు గ్రామాల రైతులకు పంట పొలాలకు సాగునీరు అంది అవకాశం ఉందని రైతులకున్యాయం జరిగేలా ఎమ్మెల్యే విజయుడు ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పనులను ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి ఎమ్మెల్యే శనివారం అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నెట్టెంపాడు ప్రాజెక్టు పనులలో భాగంగా 99వ 100వ,106 డిస్ట్రిబ్యూటర్ కాలువల పనులను త్వరగా పూర్తి చేస్తే అయిజ, ఇటిక్యాల, వడ్డేపల్లి, మనవపాడు మండల రైతులకు సాగునీరు అందించడం ద్వారా 35 వేల ఎకరాల ఆయకట్టు సాగులోకి వస్తుందని ఎమ్మెల్యే వివరించారు. ఇరిగేషన్ శాఖ అధికారులు ప్యాకేజీ పనులు త్వరగా పూర్తిచేసి రైతులకు సాగునీరు అందించాలని ఎమ్మెల్యే అధికారులను సూచించారు. ఎమ్మెల్యే విజయుడు వెంట ఇరిగేషన్ శాఖ అధికారులు, వివిధ గ్రామాల రైతులు మాజీ ఆలయ చైర్మన్ బాలకృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి హనుమంతరెడ్డి, వావిలాల రంగారెడ్డి, పుల్లూరు పరమేశ్వర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, నరేందర్ రెడ్డి, చాగాపురం మాజీ సర్పంచ్ వెంకట్రాములు, గోవర్ధన్ రెడ్డి, తిప్పన్న, జయన్న గౌడ్, గొల్లకేశన్న తదితరులు పాల్గొన్నారు..



నెట్టెంపాడు ప్యాకేజీ పనులను పరిశీలిస్తున్న అలంపూర్ ఎమ్మెల్యే

### హెల్మెట్ లేకుంటే కలెక్టరేట్లోకి..

# ద్విచక్ర వాహనానికి నో ఎంట్రీ

- జిల్లాలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను విజయవంతం చేయాలి
- జనవరి 26వ తేదీన ప్రశంస పత్రాలు
- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్
- రోడ్డు భద్రత మాసోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, జిల్లా కలెక్టర్



రోడ్డు నిబంధనల అవగాహన స్టిక్కర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్, ఎస్పీ

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 4 ప్రభాతవార్త:** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకుని జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలు, వాహనాలకు అంటించే అవగాహన స్టిక్కర్‌లను కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ రోడ్డు భద్రత అనేది అత్యంత ప్రాధాన్యమైనదని, మానవ తప్పిదాల వల్ల అనేక రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని, ప్రమాదాలలో 18నుంచి 45 సంవత్సరాల లోపు వారే ఎక్కువగా చనిపోతున్నారని, వీటిని నివారించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. రహదారులపై పోలీస్ శాఖ అధికారుల ద్వారా కనుగొన్న బ్లైండ్ స్పాట్లవద్ద రేడియం స్టికర్లతో కూడిన సూచికలను ఏర్పాటు చేయాలని ఆర్అండ్‌బి అధికారులకు కలెక్టర్ సూచించారు. రోడ్డు ప్రమాదాలను నిలువరించేందుకు వీలుగా ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా చర్యలు పాటించేలా ప్రజల్లో అవగాహన పెంపొందించాలనిఈసందర్భంగా కలెక్టర్ అధికారులకు సూచించారు. రహదారులపై అవసరమైన చోట వాహన వేగాన్ని నియంత్రించే స్పీడ్ బ్రేకర్స్‌లను ఏర్పాటు చేయాలని, కెమెరాలు, లైట్లు, స్పీడ్ కెమెరాలు, పాదచారులు రోడ్డు దాటే దగ్గర జీబ్రా క్రాసింగ్, లైటింగ్, రోడ్డు రిఫ్లెక్టింగ్ లైట్లు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించేలా వ్యాసరచన, చిత్రలేఖన పోటీలను నిర్వహించాలని డిఈఓను ఆదేశించారు. ఉత్తమంగా ప్రదర్శించిన విద్యార్థులకు జనవరి 26వ తేదీన ప్రశంస పత్రాలు అందజేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మహిళా సంఘాలతో రోడ్డు భద్రత ప్రమాదాలు జరగకుండా అవగాహన పెంచేలా కలెక్టరేట్ ప్రాంగణంలో ముగ్గుల పోటీలను నిర్వహించి, ఉత్తమ ముగ్గులకు 26వ తేదీన ఉత్తమ ప్రశంసా పత్రాలను అందజేసేలా ఏర్పాటు చేయాలని పిడిడిఆర్‌డిఎకు సూచించాలని ఆర్టీవోను కలెక్టర్ ఆదేశించారు. సమీకృత కలెక్టరేట్ కార్యాలయాల్లోకి వచ్చే ద్విచక్ర వాహనాలకు హెల్మెట్లు తప్పనిసరి అని కలెక్టర్ బాధావత్ సంతోష్ సూచించారు. కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖల్లో పనిచేసే ఉద్యోగులు కానీ, కలెక్టరేట్ కార్యాలయానికి వచ్చే సందర్శకులు కానీ విధిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ లేని ఏ ఒక్క వాహనాన్ని లోపలికి అనుమతించొద్దని సిబ్బందికి కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. –మిగతా4లో..

# పెబ్బేరు రైతు ప్రవీణ్‌కుమార్‌రెడ్డికి అభ్యుదయ ఆదర్శ రైతు పురస్కారం

**పెబ్బేరు జనవరి 4 ప్రభాతవార్త:** విజ్ఞాన్ విశ్వవిద్యాలయం, రైతు నేస్తం అధ్వర్యంలో సంక్రాంతి సంబరాలలో భాగంగా అభ్యుదయ ఆదర్శ రైతుపురస్కారం ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెంనాయుడు, నరసరావుపేట ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయులు, పద్మశ్రీ వై. వెంకటేశ్వరరావు, విజ్ఞాన్ విశ్వవిద్యాలయం ఛాన్సలర్‌లావు రత్తయ్య చేతుల మీదుగా విజ్ఞాన్ విశ్వవిద్యాలయం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ నందు శనివారం రోజు పెబ్బేర్ గ్రామానికి చెందిన ప్రకృతి వ్యవసాయ రైతు ప్రవీణ్ కుమార్‌రెడ్డికి అందజేయడం జరిగింది.

# పెండింగ్ భూ పరిహారం మంజూరు

**బిజినేపల్లి, జనవరి 4 ప్రభాతవార్త:** మార్కండేయ రిజర్వాయర్ నిర్మాణంలో భాగంగా 04.011/2 ఎకరాల భూములు కోల్పోయిన రైతాంగానికి రూ.90 లక్షల పరిహారం బిల్లులు మంజూరైనట్లు ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వంలోనిర్మాణం చేపట్టిన మార్కండేయ ప్రాజెక్టు రైతులకు అందాల్సిన పరిహారం అందకపోవడంతో ఏడాదిన్నరగా ఎదురు చూపులు తప్పలేదు. దీంతో ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్‌రెడ్డి, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి రైతులు కోల్పోయిన భూపరిహారాన్ని మంజూరు చేయించారు. శాయినిపల్లిలో 35 మంది రైతులకు గాను రూ.60 లక్షల 55వేల684 లు, గంగారంలో 25మంది రైతులు గాను రూ.28 లక్షల 72వేలు మొత్తం రూ. 90 లక్షలు మంజూరు అయినట్లు వివరించారు. మార్కండేయరిజర్వాయర్ నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులు పరిహారం చెల్లింపు పట్ల ప్రభుత్వానికి, ఎమ్మెల్యేకూచుకుల్ల రాజేష్‌రెడ్డి, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ సర్పంచ్ మస్కూరి అవంతి శంకర్, గిరిజన రాష్ట్ర నాయకులు వాల్యానాయక్, రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళలు ఆర్థిక పురోగతి సాధించాలి

### మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి

**అమరచింత జనవరి 4 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మహిళలు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని లక్ష్యంతో ఇందిరా మహిళ శక్తి పథకాల ద్వారా మహిళలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరిఅన్నారు. మండలంలోని నందిమల్ల గ్రామానికి చెందిన సత్యమ్మ కు ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ఉపాధి పొందేందుకు చేపల విక్రయ వాహనాన్ని మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి శనివారం అమరచింత మండల తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో వాహనానికి ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రంలో పేరుగాంచిన జూరాల ప్రాజెక్టు దగ్గర చేపల వృత్తి ద్వారా ఉపాధి పొందుతున్న మత్స్య కార్మికులకు ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఆయన అన్నారు. ప్రభుత్వం పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా కార్యదర్శి, అయూబ్ ఖాన్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి, హనుమంతు నాయక్, నందిమల్ల వెంకటరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపిటిసిలు మహంకాళి విష్ణు తిరుమలేష్ శ్యాం కుమార్ ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

## 8న విద్యార్థి విజయోత్సవ సభ

◆ గోడపత్రికలు విడుదల చేసిన వైస్ ఛాన్స్‌లర్, ప్రొఫెసర్ శ్రీనివాస్



గోడపత్రిక ఆవిష్కరిస్తున్న వైస్ ఛాన్స్‌లర్, విద్యార్థి సంఘం నాయకులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 4 ప్రభాతవార్త:** పాలమూరు యూనివర్సిటీలో లా ఇంజనీరింగ్ కళాశాలల ఏర్పాటు చేస్తున్న సందర్భంగా విద్యార్థి విజయోత్సవ సభను ఈనెల 8న లైబ్రరీ ఆడిటోరియం పాలమూరు యూనివర్సిటీలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే సభకు సంబంధించిన గోడ పత్రికను ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్, ఓఎస్డి టు వైస్ ఛాన్స్‌లర్ డా. మధుసూదన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ ఈనెల 8న నిర్వహించే విజయోత్సవ సభకు ముఖ్య అతిథిగా మహబూబ్‌నగర్ శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి హాజరవుతున్నారని అదేవిధంగా యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్, రిజిస్టర్ ఇతర అధ్యాపక బృందం పాల్గొంటున్నారని కావున విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పియు జేఏసీ చైర్మన్ బత్తిని రాము, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సందె కార్తిక మాదిగ ,పిడిఎస్‌యు ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పవన్ కుమార్, ఎన్ఎస్‌యుఐ పియు అధ్యక్షుడు వంశీకుమార్, ఎస్ఎఫ్ఐ పియు నాయకులు ఆంజనేయులు విద్యార్థులు స్వామి, అజార్, శివ, రవి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ఆల సోదరుని ప్రథమ వర్ధంతి

-హాజరైన మాజీ ఎంపి రావుల, ఇతర నాయకులు



దివంగత ఆల శశివర్ధన్‌రెడ్డికి నివాళులర్పిస్తున్న నాయకులు, తదితరులు

**భూత్పూర్, జనవరి 4, ప్రభాతవార్త:** దేవరకద్ర అసెంబ్లీ నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సోదరుడు ఆల శశివర్ధన్‌రెడ్డి గతేడాది జనవరి నాల్గున దివంగతులయ్యారు. కాగా శనివారం ఎమ్మెల్యే స్వగ్రామం భూత్పూర్ మండలంలోని అన్నాసాగర్‌లో దివంగత ఆల శశివర్ధన్‌రెడ్డి ప్రథమ వర్ధంతిని మాజీ ఎమ్మెల్యే ఆల దంపతులతో పాటు వారి కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల శశివర్ధన్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వర్ధంతికి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు, భూత్పూర్ మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, సింగిల్ విండో చైర్మన్ కదిరే అశోక్‌రెడ్డి, జిల్లా మత్స్యకార సంఘం మాజీ అధ్యక్షుడుమనెమోని సత్యనారాయణతో పాటు పార్టీ నాయకులు సత్తూర్ నారాయణగౌడ్, టి మురళీధర్‌గౌడ్, తూము శ్రీనివాస్‌రెడ్డి, మేకల సత్యనారాయణ, సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్, మొహ్మద్ సాధిక్, మొహ్మద్ ఆహ్మద్, మొహ్మద్ షేక్ యాసిన్, మూష సాయిలు, మందడి సరోజ్‌రెడ్డి, సత్తూర్ సురేష్‌గౌడ్, నరేష్‌గౌడ్, గడ్డంరాములు, సత్తూర్‌అశోక్‌గౌడ్, సత్తూర్‌కృష్ణయ్యగౌడ్, రాము రాథోడ్, మేకల సత్యనారాయణ, గడ్డం ప్రేమ్‌కుమార్, గడ్డం యాదయ్య, సత్తూర్ అశోక్‌గౌడ్, బాల్‌రెడ్డిలతో పాటు నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులతోపాటు మాజీ ఎంపి రావులచంద్రశేఖర్‌రెడ్డి, మాజీ మంత్రి నర్సింహులు, మాజీ జెడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి, వనపర్తి జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్ కోఆప్షన్ మాజీ సభ్యుడు పొన్నకల్ మహిమూద్, గొడుగు అంజనేయులుతో పాటునియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి ఎమ్మెల్యే ఆల అభిమానులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**కృష్ణ, జనవరి 4 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో జరగబోయే శ్రీశ్రీశ్రీ క్షీరలింగేశ్వర స్వామి వారి జాతర మహోత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లను గురించి ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో సమీక్షించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా వాకిటి శ్రీహరి మాట్లాడుతూ, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పకడ్బందీగా జాతర ఏర్పాట్లను చేసేలా అధికారులకు, నిర్వాహకులకు, గ్రామ పెద్దలకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ముఖ్య నాయకులు అన్ని ప్రభుత్వ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## పిఆర్టియు టిఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



**పెబ్బేరు జనవరి 4 ప్రభాతవార్త:** పెబ్బేరు పట్టణంలో ఎంఆర్సి భవనం నందు పిఆర్టియు టీఎస్ క్యాలెండర్ స్థానిక ఎంఈఓ యస్ జయరాములు చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల ఎంఈఓ యస్ జయరాములు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలే ప్రధాన ఎజెండాగా తీసుకొని ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించే ఏకైక సంఘం పిఆర్టియు టీఎస్ సంఘం అని, ఉపాధ్యాయుల, విద్యార్థుల, పాఠశాల శ్రేయస్సే తమ ప్రధాన లక్ష్యంగా భావించి చిత్తశుద్ధితో పనిచేస్తున్నటువంటి సంఘం పిఆర్టియు టీఎస్ సంఘమని పిఆర్టియు టీఎస్ సంఘాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెబ్బేర్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ విష్ణువర్ధన్ రావు, గుమ్మడం కాంప్లెక్స్ హెడ్మాస్టర్ వి నరసింహారావు, పెబ్బేరు మండల అధ్యక్షులు డి చిన్న రాములు, ప్రధాన కార్యదర్శి బి దుర్గాప్రసాద్ యాదవ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి నరసింహ గౌడ్, కే చంద్రశేఖర్ రెడ్డి, పి శివశంకర్ యాదవ్, పి మహేష్ నాయుడు, రాష్ట్ర ఉపాధ్యక్షులు అశోక్ వర్ధన్ రెడ్డి, రాష్ట్ర మహిళా కార్యదర్శి షర్మిష్ఠ దేవి, రాష్ట్ర కార్యదర్శి దాయనంద్, మహిళా కార్యదర్శి సుమతి, శ్రీరంగాపురం మండల అధ్యక్షులు విరాజు, ఎల్ఎఫ్ఎల్ హెచ్ ఎం నారాయణ, ప్రాథమిక సభ్యులు కృష్ణయ్య గౌడ్, రాఘవేంద్ర సాగర్, పావని, మహమూద్ పాషా, తిరుపతి, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం

**ఆత్మకూరు జనవరి4 ప్రభాతవార్త:** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణ సమీపంలోని మల్లాపురం వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం రోజు వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గడచిన మూడు రోజులుగా కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం రోజు సతీసమేతంగా వెంకటేశ్వర కళ్యాణోత్సవాన్ని వేద పండితులు భాజా భజంత్రీల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొనగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆత్మకూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ ,మాజీ మండలఅధ్యక్షులు రహమతుల్లా, మఖ్తల్ నియోజకవర్గం కాంగ్రెస్ అధ్యక్షులు తులసిరాజు యాదవ్ ,పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు ,పట్టణ ప్రముఖులు బంగారు శ్రీనివాసులు, శ్రీధర్‌గౌడ్ ,కోటేశ్వర్ ,వెంకటన్న ,నాగేష్ తదితరులతో పాటుగా పలువురు ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## కన్నుల పండుగగా శ్రీవారికి కోటి పుష్పాలతో పుష్పాభిషేకం



కోటి పుష్పాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్న సరిత, శామల, కేశవ్

**గద్వాల జనవరి 4 ప్రభాతవార్త :** శ్రీ శ్రీ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి కోటి పుష్పభిషేకం మహోత్సవంలో గద్వాలలో కన్నుల పండుగలా జరిగింది. మాజీ జడ్పీ చైర్ పర్సన్, గద్వాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సరిత తిరుపతయ్య, మాజీ జడ్పీటీసీ బాసుశామ్యల హనుమంత్ నాయుడు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో నడిగడ్డ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని నాయకులు, చైర్మన్ బీఎస్ కేశవ్, కళావతి, సరితతిరుపతియ్య, బాసుశామల హన్మంత్ నాయుడు లు తెలిపారు. టిటిడి కళ్యాణ మండపం గోవింద నామస్మరణతో మార్మోగినది శనివారం గద్వాల జిల్లా కేంద్రంలోని టీ.టీ.డీ కళ్యాణ మండపములో మున్సిపల్ చైర్మన్ దంపతులు బి.యస్.కళావతి కేశవ్ గురుస్వామి ఆధ్వర్వంలో ఏర్పాటు చేసిన అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు అయిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శ్రీ శ్రీ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి కోటి పుష్పభిషేకం మహోత్సవం, స్నపన తిరుమంజనం అభిషేకం, హోమం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్ పర్సన్, గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీమతి సరిత తిరుపతయ్య, మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల హనుమంత్ నాయుడు, ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హాజరయ్యారు. ముందుగా మున్సిపల్ చైర్మన్ దంపతులు స్వామి వారికీ రంగు రంగుల పుష్పాలతోమంగళ వాయిద్యాల నడుమ స్నపన తిరుమంజనం అభిషేకం, హోమం, పుష్పభిషేకం మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహబూబ్‌నగర్ కు చెందిన పండితులు శ్రీనివాస చార్యులు శ్రీవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేశారు. అనంతరం చైర్మన్ దంపతులు స్వామి వారి మహా మంగళహారతి, తీర్థ ప్రసాదాలను స్వీకరించి స్వామి వారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్బంగా సరిత తిరుపతయ్య మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులతో గద్వాల నియోజకవర్గంలో అన్ని వ్యాపారాల్లో దినదినాభివృద్ధి చెందుతూ ఆ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా గద్వాల నియోజకవర్గం ప్రజలందరికి ఉండాలని కోరుతూ అందరు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్ల వారి, వారి కుటుంబ సభ్యులతో, సుఖ సంతోషలతో ఉండాలని మనస్ఫూర్తిగా భగవంతుడుని కోరుకున్నట్లు ఆమె తెలిపారు. చైర్మన్ కేశవ్ గురుస్వామి మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి శరణాగతి మండల దీక్షలు మాలధారణా స్వీకరించి భక్తి శ్రద్ధలతో 41 రోజుల పాటు పసుపు వస్త్రాలు ధరించి, వివిధ ప్రత్యేక పూజలు స్వామి వారిని కొలుచుకొని పూజలు, భజనలు, నియమనిష్ఠలతో చేస్తారని తెలిపారు. భక్తులు, దీక్షలు పూనుకొని వెంకటేశ్వర స్వామి వారిని ధ్యానించడంతో వారి కుంటుబానికి అష్ట ఐశ్వర్యాలు, సకల లాభాలు, ఆరోగ్యం, సిద్ధిస్తుందని చైర్మన్ కేశవ్ తెలిపారు. గద్వాల నియోజకవర్గం ప్రజలకు రైతులు అందరూ ఆయురారోగ్యలతోను, అష్టఐశ్వర్యాలతోను ఉండాలని కోరుకుంటూ ఆ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు అందరిపై ఎల్లవేళలా ఉండాలని భగవంతుడుని కోరుకున్నట్లు వారు తెలిపారు. ఈ పూజ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దశరథం ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్స్, గోవిందా స్వాములు, అయ్యప్ప స్వాములు, ఆంజనేయ స్వాములు, శివ స్వాములు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వత్తిడి లేని చదువులను విద్యార్థులకు అందించాలి



విద్యార్థులకు అవగాహన కలిగిస్తున్న సైకాలజిస్ట్ శ్రీనివాస్

**కోయిల్ కొండ, జనవరి4 ప్రభాతవార్త :** ప్రస్తుత సమాజంలో వత్తిడి లేని చదువులను విద్యార్థులకు అందించినప్పుడే వారు వి జయం సాధిస్తారని ప్రముఖ సైకాలజిస్ట్ శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల పరిధిలోని గార్లపాడు జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వందేమాతరం ఫౌండేషన్, స్పందన ఈదా ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు మూర్తిమత్వా నిర్మాణం కొరకు, వ్యక్తిత్వ వికాసం కొరకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సైకాలజిస్ట్ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు భవిష్యత్తులో ఉపయోగపడే సందేశాన్ని అందించారు. విద్యార్థులు చదవడంలోనూ, చదివింది గుర్తుంచుకోవడంలోనూ ఎందుకు విఫలం అవుతున్నారో, సమాజంలో మంచి మూర్తిమత్వ విలువలు కలిగిన పౌరులుగా ఎందుకు తయారు కావడం లేదు అనే అంశంపై క్లుప్తంగా ఆయన వివరించారు. మన మనసు చదువుపై ఏ విధంగా శ్రద్ధ కలగాలని అందుకు కొన్ని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పవన్ కుమార్, వందేమాతరం ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ రవీందర్ రెడ్డి, ఫౌండేషన్ సభ్యులు వెంకట్రాంరెడ్డి, ధమాయ పల్లి వెంకటేష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలి

పెబ్బేర్ సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కు వినతి



మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేసిన మున్సిపల్ సిబ్బంది

**పెబ్బేరు జనవరి 4 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో సుమారు 65 వేల మంది కాంటాక్ట్ ఔట్ సోర్సింగ్, ఎన్ఎంఆర్, ఫిక్స్ పే తదితర పద్ధతుల్లో ఉద్యోగులు కార్మికులు పనిచేస్తున్నారు. సంవత్సరాల తరబడి విధులు నిర్వహిస్తున్న పర్మినెంట్ కనీస గాని, వేతనాలు అమలు కావడం లేదు అర్హత కలిగిన వారికి ప్రమోషన్లు ఇవ్వడం లేదు. అనేక మున్సిపాలిటీలలో నెలల తరబడి వేతనాలు చెల్లించడం లేదుకార్మికులకు ఎలాంటి రక్షణ సదుపాయాలు కల్పించకపోవడంతో పనిచేసే క్రమంలో ప్రమాదాలు జరిగి అనేకమంది మరణిస్తున్నారు. అటువంటి వారికి ప్రభుత్వం ఎలాంటి నష్టపరిహారం చెల్లించడం లేదు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని పరిశుద్ధ కార్మికులందరికీ కనీస వేతనాలు అమలు చేయాలని శాశ్వతమైన పనులకు, శాశ్వతమైన కార్మికులను నియమించాలని భారత రాజ్యాంగం దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు, హైకోర్టు చెబుతున్నప్పటికీ ఏ ఒక్కటి అమలుకు నోచుకోవడం లేదు. రాష్ట్రంలో మున్సిపల్ కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కార్మికులకు పిఆర్సి లలో నిర్ణయించిన మినిమం బేసిక్ పెయిన్ కనీస వేతనంగా చెల్లిస్తున్న ఆనవాయితీ ఉంది కానీ గత ప్రభుత్వం జీవన్ నెంబర్ 60 ప్రకటించినప్పటికీ జీఓలో పేర్కొన్న కేటగిరీల వారి వేతనాలను మున్సిపల్ కార్మికులకు చెల్లించలేదు దీనిపై ప్రభుత్వం వెంపడే స్పందించి తమ సమస్యలకు త్వరగా పరిష్కరించాలని మున్సిపల్ సిబ్బంది శనివారం రోజు కమీషనర్ గణేష్ బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గంధం రాముడు, ఉపాధ్యక్షులు రంజిత్ కుమార్, కార్యదర్శి గంగన్న, బక్కన్న, వి రాజు, భగవంతు యాదవ్, తిరుపతమ్మ, ఎస్ లక్ష్మి, అనంతమ్మ తదితరులు పాల్గొని ధర్నాని విజయవంతం చేశారు.

## ఎస్ఎన్ఎస్ కంపెనీపై పొల్యూషన్ కంట్రోల్ బోర్డు టాస్క్ ఫోర్స్ కమిటీ విచారణ

◆ హాజరైన ఫిర్యాదుదారుడు, కంపెనీ యాజమాన్యం



పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారుల విచారణకు హాజరైన ఫిర్యాదుదారుడు శ్రీధర్‌రెడ్డి

**ఇటిక్యాల, జనవరి4 ప్రభాతవార్త:** మండల పరిధిలోని జింకులపల్లి గ్రామ సమీపంలో 15 వేల క్రితం ఏర్పాటు చేసిన ఎస్.ఎన్.ఎస్ కంపెనీ వల్ల దాదాపు తొమ్మిది గ్రామాల ప్రజలువాయు కాలుష్యం పీల్చుకొని అనారోగ్యాలకు గురవుతున్నారని అలాగే కంపెనీ పక్కన ఉన్న పంట పొలాలలోకి కలుషిత నీటి విడుదల వల్ల పంటలు నాశనం అవుతు న్నాయని కంపెనీపై చర్యలు తీసుకోవాలని గత నెలలో మాజీ ఎంపీపీ భర్త షేకుపల్లి శ్రీధర్ రెడ్డి హైదరాబాదులోని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులకు ఫిర్యాదు చేశారు. అందులో భాగంగా శనివారం హైదరా బాదులోని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు టాస్క్ ఫోర్స్ అధికారుల బృందం అధికారులు ఫిర్యాదుదారుడు శ్రీధర్ రెడ్డి. ఎస్ఎన్ఎస్ కంపెనీ ఎండి. మేనేజర్ జనరల్ మేనేజర్ ఇరువురి సమక్షంలో విచారించారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారుడు శ్రీధర్ రెడ్డి విచారణ అధికారులతో మాట్లాడుతూ ఎస్ఎన్ఎస్ కంపెనీ వల్ల మండల పరిధిలోని 9 గ్రామాల ప్రజలు వాయు కాలుష్యం వల్ల అనారోగ్యాలకు గురవుతున్నారని అలాగే కలుషిత నీటి ప్రవాహం వల్ల పంటలు నాశనం అవుతున్నాయని అంతేకాక కలుషిత నీరు లచ్చమ్మ చెరువు, కృష్ణా నదిలోకి చేరుకుంటుందని నిబంధనలకు విరుద్ధంగా వాయు కాలుష్యం వల్ల పర్యావరణానికి పెను ప్రమాదం అవుతుందని కంపెనీపై చర్యలు తీసుకోవాలని ఇప్పటికే కంపెనీపై వచ్చినపత్రిక కథనాలు. మీడియా కథనాలు. వాస్తవ పరిస్థితులను పూర్తి ఆధారాలతో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు టాస్క్ ఫోర్స్ అధికారుల బృందానికి ఫిర్యాదుదారుడు శ్రీధర్ రెడ్డి వివరించారు..

## విద్యార్థులు ఆంగ్ల భాషకు ప్రాధాన్యత ఇవ్వాలి



**ఇటిక్యాల, జనవరి4 ప్రభాతవార్త:** విద్యార్థులు ఆంగ్ల భాషకు ప్రాధాన్యత ఇవ్వాలని అలాగే ఆంగ్ల భాషపై పూర్తిస్థాయిలో పట్టు సాధించాలని విద్యార్థులకు ఆంగ్ల భాష యొక్క ప్రాముఖ్యతను మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో గల సరస్వతి ఇంటర్నేషనల్ స్కూల్ నందు ఇంగ్లీష్ ఫేస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది విద్యా సంవత్సరం మొదటి భాగం నుండి ఇప్పటి వరకు పాఠశాలలో నేర్చుకున్న ఇంగ్లీష్ పాఠ్యాంశాన్ని యాక్టివిటీ మోడల్ చార్ట్స్ రూపంలో తరగతి గదిలో టీచర్స్ ఏర్పాటు చేశారు. విద్యార్థులు నేర్చుకున్న పాఠ్యాంశాలను వారి తల్లిదండ్రులకు కూడావివరించారు. దీంతో పిల్లలకు ఇంగ్లీష్ సబ్జెక్ట్. మరియు ఇంగ్లీష్ గ్రామర్ ఎంతవరకు నేర్చుకున్నారో తల్లిదండ్రులకు కూడా అర్థమయ్యే విధానంలో తెలిపేలా చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గోవర్ధన్ రెడ్డి , డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి , కరస్పాండెంట్ మధులిక రెడ్డి , ప్రిన్సిపాల్ నందిని కేని , ఆంగ్ల ఉపాధ్యాయులు పద్మ, అమిర్ సింగ్, లావణ్య, రాగసుధా, సునంద, రేవతి ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## శనైశ్చరస్వామికి తిల,తైలా అభిషేక పూజలు



**బిజినేపల్లి, జనవరి4 ప్రభాతవార్త :** నంది వడ్డేమాన్ గ్రామంలో శనివారం శ్రీసార్థా సప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి ప్రత్యేకంగా తిల తైల అభిషేకాల పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానఅర్చకులు డా. గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేకంగా అష్టోత్తర నామాలతో తిలతైల అభిషేక పూజల్లో పాల్గొన్నారు. ఈ మాసములో బ్రహ్మ సూత్రం గల పరమ శివుని దర్శనం చేయడం ఏంతో పుణ్యఫలితమని అన్నారు. భక్తుల శనిగ్రహ జన్మరిత్యా గోచార రీత్యా ఉన్న గ్రహదోష పరిహారానికి, శాంతి కొరకు శనేశ్వర స్వామినీ నువ్వులనూనె, జిల్లేడుపూలు, జమ్మి, జిల్లేడు ఆకులతో ఈరోజు స్వామి వారిని పూజించారని అన్నారు. అనంతరం గోన బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మ సూత్రం గల పరమశివునికి ఈరోజు భక్తులచే సామూహిక రుద్రాభిషేక పూజలు, అర్చనలు ప్రత్యేకంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. గణపతి, నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, ఆలయ కమిటీసభ్యులు, రాజేష్ ప్రభాకర్, పుల్లయ్య, ఆలయ అర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమమహేశ్వర్, సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళలను వేధిస్తే కఠిన చర్యలు

◆ డీఎస్పీ వెంకటేశ్వర్లు ◆ నలుగురు ఆకతాయిలకు కౌన్సిలింగ్

**మహబూబ్‌నగర్ బ్యూరో జనవరి 4 ప్రభాతవార్త:** మహిళలు నువ్వు అమ్మాయిలను వేధిస్తే కఠిన చర్యలు ఉంటాయని డిఎస్పి వెంకటేశ్వర్లు హెచ్చరించారు. జిల్లా ఎస్పీ డి.జానకి ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ భరోసా కేంద్రంలోని షిటీం కార్యాలయంలో అమ్మాయిలను వేధించిన నలుగురు ఆకతాయి అబ్బాయిలకు కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహిళల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ, యువతకు బలమైన సామాజిక బాధ్యతను కలిగి ఉండాలని సూచించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అందరూ జాగ్రత్తగా ఉండాలని, మహిళలపై గౌరవం చూపడం అందరి విధి అని చెప్పారు. ఈ కార్యక్రమంలోఉమెన్ పిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, ఎన్‌జిఓస్ చంద్రశేఖర్, జగపతి రావు, రాజసింహుడు మరియు "షి" టీం సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సంక్షేమమే పీఆర్టియు ధ్యేయం

◆ కృష్ణ మండల అధ్యక్షులు దండు శేఖర్

**కృష్ణ, జనవరి4 ప్రభాతవార్త :** పీఆర్టియూ కృష్ణ మండల కార్యవర్గ సభ్యులు మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు, యంపిడిఓ, యంఆర్ఓ, పోలీస్ స్టేషన్, బ్యాంకు తదితర ఆఫీసులలో అధికారులకు, సిబ్బందికి పీఆర్టియూ 2025 క్యాలెండర్, టేబుల్ క్యాలెండర్లను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మహిళా ఉపాధ్యాయినీలకు మహిళా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు దండు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పని చేసే సంఘం పీఆర్టియూ మాత్రమే అని గుర్తుంచుకోవాలన్నారు. అదేవిధంగా పెండింగులో ఉన్న నాలుగు డిఏలను, పీఆర్సీను అతిత్వరలో సాధిస్తామని పేర్కొన్నారు. ఉపాధ్యాయులంతాతరగతి గదులలో చక్కగా భోధన చేయాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలి సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దయాకర్ రెడ్డి, యంపిడిఓ జానయ్య, పోలీస్, బ్యాంకు సిబ్బంది, ప్రధాన కార్యదర్శి అజయ్, గౌరవ అధ్యక్షులు యన్. శివరాజ్, అసోసియేట్ అధ్యక్షులు అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు తిరుమలరావు, కార్యదర్శి వి రామకృష్ణ, రాష్ట్ర జిల్లాభాధ్యులు విరుపాక్షప్ప, మాధవి, నరేందర్, రమేష్, కుర్మన్న, ఈరన్న, రాఘవేంద్ర, శ్రీనివాసులు, చంద్ర శేఖర్, రాజన్న, ఆనంద, షాహీన్, రేణుక దేవి, సంతోషి, రంగారావు, ఖాసిం అలీ, రవి కుమార్, భారతి, ఆస్మా, సురేఖ, పద్మలత, తాయప్ప, వినోద్, పుష్ప, అఖిల్, ఉమేష్ పాల్గొన్నారు.

## ఎస్‌టియు క్యాలెండర్ ఆవిష్కరణ

**ఉప్పునుంతల, జనవరి 4 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉప్పునుంతల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్టేట్ టీచర్స్ యూనియన్ డైరీ, క్యాలెండర్లను (ఎస్‌టియు)నుశనివారం ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం జటప్రోలు శ్రీనివాస్ రెడ్డి, ఎస్‌టియు ఉపేంద్ర మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకటయ్య, కపిలవాయి విష్ణుమూర్తి, జిల్లా కౌన్సిలర్ కేతావత్ రాములు, రాజు, శ్రీనివాసులు, సభ్యులు రాజేశ్వర్ రెడ్డి, సరళ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ గుడి నిర్మాణ అంచన వ్యయం కోటి యాభై లక్షలు

**ఆత్మకూరు జనవరి4 ప్రభాతవార్త:** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో నూతనంగా నిర్మాణం చేపట్టనున్న పెద్దమ్మ గుడి ఆలయ నిర్మాణానికి కోటి యాభై లక్షల రూపాయల వరకు ఖర్చు జరగనిందని ఆచార్య అనుమేష్ వెంకటేశ్వర శర్మ తదితరులు వెల్లడించారు. పట్టణంలో పెద్దమ్మ గుడి ఆలయ నిర్మాణం చేపట్టేందుకు పట్టణానికి చెందిన ప్రముఖులు తిరుపతి ఆస్థానం నుండి ప్రత్యేకంగా ఆత్మకూరుకు రప్పించినగుడి నిర్మాణ బృందం ఈ మేరకు అంచనా వేయాన్ని పట్టణ ప్రజలకు ప్రముఖులకు వివరించారు త్వరలో చేపట్టనున్న పెద్దమ్మ గుడి ఆలయ నిర్మాణానికి పట్టణంలోని ప్రముఖులువ్యాపారస్తులు తమ వంతు సహకారంగా ఆర్థిక సహాయం అందజేయాలని మాజీ ఎంపీపీ శ్రీధర్‌గౌడ్ ఆత్మకూరు మండలం టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రవికుమార్ యాదవ్ తదితరులు విజ్ఞప్తి చేశారు. శనివారం రోజు ఆత్మకూర్‌పట్టణంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో జరిగిన పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణం చేపట్టనున్న అఖిలపక్ష నాయకులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పట్టణ ప్రముఖులు కొన్ని రవికాంత్, బంగారు భాస్కర్ ,మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ కోటేశ్వర్ తదితరులతో పాటుగా పట్టణ ప్రముఖులు జిందగీ శ్రీనివాసులు, రిటైర్ ఉపాధ్యాయులు మాకం సత్యం ,వెంగలి రజనీకాంత్, తదితరులతో పాటుగా పలువురు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ధనుర్మాస ప్రత్యేక పూజలు

**బిజినేపల్లి, జనవరి4 ప్రభాతవార్త:** పాలెం శ్రీ అలర్మెల్ మంగ సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ధనుర్మాస ప్రత్యేక పూజలు 20వ రోజుభక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు రామానుజచార్యులు ప్రతిరోజు తెల్లవారు జామున 5 గం.లకు స్వామి వారికి సుప్రభాత సేవ, తిరుప్పావై సేవాకాలం, గోదాఅమ్మవారికి ప్రత్యేకంగాకుంకు మార్చన పుష్పార్చన, మహామంగళ హారతివేదమంత్రోచరణలో మధ్య నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు పాశుర విశిష్టతను తెలుపుతూ భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు .ఈ కార్యక్రమంలో అర్చకులు జయంత్ శుక్ల చక్రపాణి అరవిందు ఆలయ సిబ్బంది బాబయ్య, వెంకటేష్, జగదీష్, భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ ఆలయానికి సీసీ రోడ్డు వేయాలని వినతి

**కొత్తకోట జనవరి 4 ప్రభాతవార్త:** కొత్తకోట మండల పరిధిలోని శ్రీ కృష్ణ ఆలయానికి వెళ్లే రోడ్ కు సీసీ వెయ్యాలని కోరుతూ శనివారం శ్రీ కృష్ణ ఆలయ కమిటీ సభ్యులు దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కానాయపల్లి రోడ్ లో ఉన్న పంపౌస్ దగ్గర నుండి సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం వరకు సీసీ రోడ్ నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలనీ విజ్ఞప్తి చేశారు. జిల్లాలోనే అతి సుందరంగా ముస్తాబావుతున్న శ్రీ కృష్ణ దేవాలయానికి సరైన రోడ్ మార్గం లేదని సీసీ రోడ్ వేసేందుకు చర్యలు తీసుకోవాలని యాదవ సోదరులు విజ్ఞప్తిచేశారు. ఈవిషయమాపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ రోడ్ వేసేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ కృష్ణ ఆలయ కమిటీ సభ్యులు తిమ్మన్నయాదవ్, సత్యం యాదవ్, సాయిలు యాదవ్, బాలకొండయ్య, సాయిలుయాదవ్, రాములు యాదవ్, బాలరాజు యాదవ్, శివన్న, నాకొండ యాదవ్, శంకర్ యాదవ్, అనిల్, అంజన్న యాదవ్, తిమ్మన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పిఎం కిసాన్ సమ్మాన్ నిధి లబ్ధిదారుల పరిశీలన

**బిజినపల్లి, జనవరి 4 ప్రభాతవార్త:** రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఆరేళ్లుగా అమలు చేస్తున్న ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పెట్టుబడి సాయాన్ని పొందుతున్న రైతుల భౌతిక పరిశీలన కొనసాగుతుంది. ఆయా గ్రామాల్లో లబ్ధిదారులను వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రత్యక్షంగా కలిసి వివరాలు సేకరిస్తున్నారు. మంగనూరు రైతు వేదిక క్లస్టర్ పరిధిలో 95 మంది రైతుల వివరాలు సేకరించినట్లు ఏఈఓ క్రాంతి తెలిపారు. నేటి వరకు దాదాపు 50 మంది రైతుల నుండి వివరాలను నమోదు చేయడం జరిగిందని ఆయన వివరించారు.

## రోడ్డు భద్రత మసోత్సవాలను విజయవంతం చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ప్రయాణించే ప్రాంతాలలో బస్సుల సంఖ్యను పెంచడంపై రవాణా శాఖ అధికారులు దృష్టి సారించాలని ఆదేశించారు. అలాగే ట్రాఫిక్ పై సైతం అవగాహన కల్పించాలని అన్నారు. రాష్ట్ర రవాణా శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ రహదారి భద్రత మహోత్సవం సందర్భంగా చేపట్టే కార్యక్రమాలపై కలెక్టర్లు,జిల్లా ఎస్పీలకు తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ రోడ్డు భద్రత మాసోత్సవం పోస్టర్,స్టికర్ లను ఆవిష్కరించారు. జిల్లా రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ కిషన్, ఆర్టీసి అర్.ఎం.సంతోష్ కుమార్, అర్‌బి ఈఈ దేశ్యా నాయక్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రఘు, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

▶▶ వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు భద్రత మాసోత్సవాలు పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రణాళికలు చేయడం జరిగిందన్నారు. బ్లాక్ స్పాట్ గుర్తించి సైన్ బోర్డులు ఏర్పాటు చేయడం, విద్యాలయాల్లో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. నిబంధనలు పాటించని వాహన దారుల పై జరిమానాలు వేసేందుకు చర్యలు తీసుకోవాలని పోలీస్, రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. రోడ్డు భద్రతా కమిటీ సమావేశాలు తరచుగా నిర్వహించి ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. వాహనపై పరిమితికి మించి ప్రయాణం చేయడం, రాంగ్ రోడ్ డ్రైవింగ్, హెల్మెట్ ధరించని, ర్యాష్ డ్రైవింగ్ చేసేవాళ్లను గుర్తించి జరిమానాలు విధించాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, డిఎస్పీ వేంకటేశ్వర రావు, ఆర్డీఓ సుబ్రమణ్యం, ఆర్.టి. ఒ మానస, పంచాయతీ రాజ్ ఈ ఈ మల్లయ్య, రోడ్లు భవనాలు డి. ఈ సీతారామ స్వామి ఎన్.ఐ.సి. ఐ.ఆర్.ఎ.డి. నుండి మురళీ కృష్ణ, డి.యం ఆర్టీసీ తదితరులు పాల్గొన్నారు.

▶▶ గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు మార్చి మాసంతం వరకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. రోడ్ల పై ప్రమాదాలు జరిగినప్పుడు వారి ప్రాణాలను రక్షించేందుకు తక్షణం చర్యలు చేపట్టే విధంగా ఒక ప్రణాళిక ఉండాలని అన్నారు. జిల్లా స్థాయిలో ఉన్న రోడ్ సేఫ్టీ కౌన్సిల్ సమావేశం నిర్వహించి, ఆక్సిడెంట్ ప్రోన్ ఏరియాలను గుర్తించి, అక్కడ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు.ప్రతి పాఠశాలపరిసరాలలో ఎటువంటిప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. రోడ్లు భవనాల శాఖ, పంచాయతీ రోడ్లు, జాతీయ రహదారుల్లో అవసరమైన స్థలాలలో సైన్ బోర్డులుఉండేలా జిల్లా రవాణాశాఖ అధికారిపర్యవేక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ తో పాటు ఎస్పీ శ్రీనివాసరావు, రోడ్లు భవనాల శాఖ ఈఈ ప్రగతి, ఏపీ డి నర్సింలు, రవాణా శాఖ, విద్యాశాఖ సహయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

▶▶ విడియో కాన్ఫరెన్స్‌లో నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ , ఎస్పీ యోగేష్ గౌతమ్, ఆర్డీవో మేఘా గాంధీ, డీఎస్పీ నల్లపు లింగయ్య, అర్‌అండ్ బి డి.ఈ రాములు, ఆర్టీసీ డిపో మేనేజర్ లావణ్య,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ సౌభాగ్యలక్ష్మి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి వ్యక్తి జీవితంలో సైన్స్ చాలా అవసరం

**నారాయణపేట టౌన్, జనవరి 4 ప్రభాతవార్త :** ప్రతీ వ్యక్తి జీవితంలో సైన్స్ అనేది చాలా అవసం^మని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాల ఆవరణలో జిల్లా విద్యా వైజ్ఞానిక ఉత్సవం జరిగింది. రెండవ రోజు శనివారం ముగింపు కార్యక్రమంలో భాగంగా హాజరై ఆమె మాట్లాడుతూ నేను చూసిన చాలా ప్రదర్శనలు చాలాబాగున్నాయని, చక్కటి ప్రదర్శనతో పాటు అర్థమయ్యే విధంగా వివరించారని కొనియాడారు. పరుగెడుతున్న ప్రపంచాన్ని పట్టుకోవడానికి ప్రయత్నం చేయాలని వారికి సూచించారు. సైన్స్ ఒక్కటే కాకుండా అన్ని విషయాలలో ప్రావీణ్యం సంపాదించాలని కోరారు. పాఠశాల గది నుండి సాధన చేయాలని, అందుకు ఉపాధ్యాయులు వారిని అన్ని విషయాలలో తీర్చి దిద్దాలని పేర్కొన్నారు. రాబోయే రోజులలో ఇంకా చాలా ప్రదర్శనలతో రావాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు ఎక్కువ మొత్తంలో పాల్గొనీ చక్కటి ప్రదర్శనలు ఇవ్వడం ఎంతో అభినందనీయమన్నారు. రాబోయే రోజులలో వినూత్న ఆలోచనలతో ముందుకు రావాలని కొనియాడారు. విద్యార్థుల వినూత్న ఆలోచనలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. సైన్స్ ఒక అద్భుతమైనదన్నారు విద్యార్థులను భావి భారత పౌరులుగా తయారు చేయడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు తిలకించడానికి జిల్లా నలుమూలల నుండి విద్యార్థులు పెద్ద సంఖ్యలో రావడం జరిగింది. అంతకుముందు విద్యార్థులు ప్రదర్శనలు చూడడానికి బారులు తీరారు. నియమించిన కమిటీలు వారివారి బాధ్యతలు అలుపెరుగని రీతిలో చక్కగా నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు కూడా చూపరులను ఆకట్టుకున్నాయి. జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన దాదాపు 8 వేల మంది విద్యార్థులు తిలకించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు,జిల్లాచీఫ్ ప్లానింగ్ అధికారి యోగానంద్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మెర్సీ వసంత, జిల్లా సైన్సు అధికారులు భాను ప్రకాష్, కనకప్ప, యాదయ్యశెట్టి,ఏఎంఓ విద్యాసాగర్, సెక్టోరియల్ ఆఫీసర్ శ్రీనివాస్, నాగార్జునరెడ్డి, సీఎంఓ రాజేంద్ర కుమార్,ఎస్జిఎఫ్ సెక్రెటరీగోడుగు నరసింహులు,పిఆర్టియుజిల్లా అధ్యక్షులు జనార్దన్‌రెడ్డి, తపస్ జిల్లా అధ్యక్షులు షేర్ కృష్ణారెడ్డి, ఎంఈఓలు బాలాజీ, బాలకృష్ణప్ప, ఆంజనేయులు, కృష్ణారెడ్డి, ట్రస్మా నాయకులు సుదర్శన్ రెడ్డి, ఎండి ఖదీర్, రాజేష్ కుమార్, సంఘాల బాధ్యులు నరసింహ, వెంకట్‌రెడ్డి, రాములు, యశ్వంత్, లక్ష్మీకాంత్, జీహెచ్‌ఎంలు వెంకటయ్య, అన్నపూర్ణ, పిడీలు శ్రీధర్, మౌలాలి, వెంకటేష్, వేణు, రాజశేఖర్, కతలప్ప, రాజేష్, బాలరాజ్, సాయినాథ్, మాధవి,పర్వీన్,కృష్ణవేణి,పారిజాత, రాజేశ్వరి,అనంతసేన, అక్తర్‌పాషా, విద్యార్థులు పాల్గొన్నారు.

## లూయిస్ బ్రెయిలీ అంగవైకల్యాన్ని జయించిన మహనీయుడు

**గద్వాల జనవరి 4 ప్రభాతవార్త :** బ్రేయిలి లూయి అంగవైకల్యాణ్ణి జయించిన మహనీయుడు అని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు. జిల్లా సంక్షేమ కాఖ అధికారి డి.సునంధ, ఆధ్వర్యంలో లూయిస్ బ్రెయిలీ 216 వ జన్మదిన వేడుకలు రఘువేంద్ర కాలనిలోని అందుల పాఠశాలలో నిర్వహించడం జరిగింది. డా లూయిస్ బ్రెయిలీ గూర్చి అదనపు కలెక్టర్ నర్సింగ్‌రావు మాట్లాడుతూ లూయిస్‌బ్రెయిలీ వైకల్యాన్ని జయించి అనుకున్న పనిని సాధించిన మహనీయుడన్నారు. ఆయనే అందుల ప్రదాత అని, ఎంతో మంది అందులను విద్యావేత్తలుగా, శాస్త్రవేత్తలుగా, పత్రికాధిపతులుగా, సంగీతకళాకారులుగా, చిత్రకారులుగా, అనేక రంగాల్లో బ్రెయిలీ లిపి తో అగ్రభాగాన నిలిచెటట్లు చేసిన వ్యక్తి అని కొనియాడారు. అలాగే విద్యార్థులు లూయిస్ బ్రెయిలీ రూపొందించిన లిపి ద్వారా బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంధుల ఆశ్రమ పాఠకాల పిన్సిపాల్ రంగన్న, అంధ విద్యార్థిని విద్యార్థులు సిబ్బంది, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో పాల్గొన్న గద్వాల ఎమ్మెల్యే

**గద్వాల జనవరి 4 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన 2024-2025 కార్యక్రమంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే ని స్కూల్ సిబ్బంది, విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికి జ్యోతి ప్రజ్వలన చేశారు. శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి ఎమ్మెల్యే పూలతో నివాళులర్పించారు. చిన్నారులు ఏర్పాటు చేసిన కళాకండాలు, సైన్స్ ఆవిష్కరణలు, నాటికలు, సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. మంచి ప్రదర్శన కనబరచిన విద్యార్థులకు బహుమతులు బహుకరించి సర్టిఫికెట్, జ్ఞాపికలు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ శనివారం ప్రభుత్వ బాలుర పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెర్ కార్యక్రమానికి ఆహ్వానించినఉపాధ్యాయులకు ప్రత్యేకధన్యవాదములని చిన్నారులతోకలిసిపోవడం చాలా ఆనందంగా, అద్భుతంగా ఉందని చిన్నారుల ఆవిష్కరణలు ఎంతగానో ఆకట్టుకున్నాయని తెలి పారు. ప్రతి విద్యార్ధి తన అభిరుచులకు తగ్గట్టుగా వయసుకు మించిన ఆలోచన శక్తితో ఎంతో అద్భుతంగా కళాకృతులను, సాంస్కృతి కార్యక్రమాలను ఏర్పాటు చేయడం భాగుందని సైన్స్ ఫెర్ లాంటి కార్యక్రమాలు చిన్నారుల సృజన శక్తికి పదును పెడుతుందని ఇటువంటి కార్యక్రమాలు చిన్నారులను భవిష్యత్తులో తమ లక్ష్యాలను నిర్ధారించుకునేందుకు చాలా ఉపయోగ పడతాయని తెలిపారు. మన సంస్కృతిని మర్చిపోకుండామన చరిత్రను, ఆధునికతను కలిపి ప్రోత్సాహించడం చాలాబాగుందని తెలిపారు.ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు పిల్లలను తమ అభిరుచులకు తగ్గట్టుగా ప్రోత్సాహించాలని వారు ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి దోహదం చేస్తాయని తెలిపారు. మార్కెట్ కమిటీ చైర్మన్ కుర్వ హనుమంతు, మునిసిపల్ వైస్ చైర్మన్ బాబర్, మాజీ రాష్ట్ర ట్రైబ్యునల్ చైర్మన్ బండారి భాస్కర్, మాజీ గ్రంధాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ్, మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, కౌన్సిలర్లు మురళి, నరహరి శ్రీనివాసులు, శ్రీనివాసులు, డిఈఓ అబ్దుల్ ఘని, ఎంఈఓ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడల్లో రాణించే విధంగా ప్రోత్సహించాలి

**నారాయణపేట టౌన్, జనవరి 4 ప్రభాతవార్త :** శరీర దారుఢ్యానికి, మానసిక వికాసానికి కరాటే శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డా. కె.రాజ్‌కుమార్ రెడ్డి అన్నారు. కేశవ్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా ఫౌండర్ వ్యవస్థాపకులు కేశవ్ మాస్టర్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన కరాటే విద్యార్థిని విద్యార్థులకు శనివారం నారాయణపేట పట్టణంలోని ఎస్.ఆర్.గార్డెన్స్‌లో బెల్టుల ప్రధానోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డా. కె .రాజ్ కుమార్‌రెడ్డి హాజరై విద్యార్థినీ విద్యార్థులకు బెల్టులను అందజేశారు. అంతకుముందు కరాటే విద్యార్థులు పలు విన్యాసాలు, ప్రదర్శనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో పాటు క్రీడా రంగాల్లో రాణించేలా తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని సూచించారు. ఇటీవల డాక్టరేట్ అవార్డును అందుకున్న భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్‌ను నిర్వాహకులు శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కేశవ్ కరాటే అకాడమీ ఆల్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ మాస్టర్ అశోక్, అనురాధ, మహేశ్వరి, రాకేష్, వైశాలి, ఆరాధ్య, ఫౌండేషన్ సభ్యులు తిప్పన్న, బాలాజీ, గోపాల్, సుదర్శన్ రెడ్డి, వెంకటేష్, శివరాజ్, శ్రీనివాస్, నర్సింహ, సంతోష్, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రుద్రారెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మహబూబ్‌నగర్ పట్టణాభివృద్ధే ధ్యేయం

### కాలనీల్లో మౌళిక వసతులను కల్పిస్తాం : మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి



సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి4 ప్రభాతవార్త:** ప్రతి కాలనీలల్లో మౌళిక వసతుల కల్పన చేస్తామని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ లోని 12వ వార్డు లో 50 లక్షల తో నిర్మించిన సిసి రోడ్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలను ప్రారంభించారు. అలాగే ఇదే వార్డు లో 80 లక్షలతో చేపట్టనున్న పనులకు శంకుస్థాపన చేశారు. ఇందులో సోఫియా ప్లాజా, కమ్యూనిటీ హాల్ సిసి రోడ్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు ఉన్నాయి. అనంతరం ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో పట్టణంలో అభివృద్ధి ఎక్కడికి అక్కడ ఆగిపోయిందన్నారు, మా ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్య వైద్యం ఉపాధి పైన అధిక ప్రాధాన్యత ఇస్తూ,అభివృద్ధి ఫలాలు అందరికీ అందించాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నామని ఆయన తెలిపారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే మా లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న గ్రంథాలయ భవనాన్ని పరిశీలించారు.

**మహిళా సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం:** మహిళా సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ మున్సిపాలిటీ లోని 13 వ వార్డులో రూ.30 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డును, 10 లక్షల రూపాయలతో నిర్మించిన మహిళా కమ్యూనిటీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. మహబూబ్ నగర్ అభివృద్ధియే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఒక్క సంవత్సరం లోనే రూ.120 కోట్ల అభివృద్ధి పనులకు ఖర్చు చేశామని, ఈ ఒక్క రోజే సుమారు రెండుకోట్లు రూపాయలఅభివృద్ధి పనులు చేసుకోవడం జరిగిందన్నారు. అందులో కొన్ని ప్రారంభించుకోవడం, మరికొన్ని శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని ఆయన చెప్పారు. అంతకుముందు పోచమ్మ కాలనీ లో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలతో ఆయన మాట్లాడి వారి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్,ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ,12వ వార్డు కౌన్సిలర్‌ఉమర్, నాయకులు శ్యామ్యుల్ దాసరి, అజ్మత్ అలి, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, మున్సిపల్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో సామాజిక బాధ్యతను పెంపొందించాలి

### -నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 4 ప్రభాతవార్త:** విద్యార్థులకు మెరుగైన విద్యాబోధనతో పాటు పాఠశాల స్థాయి నుండే ప్రతి విద్యార్థి సామాజిక బాధ్యతను కూడా కలిగి ఉండేలా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయుడిపై ఉందని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. శనివారం సాయంత్రం నాగర్ కర్నూల్ కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ప్రొగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ (పిఆర్టియు టిఎస్)2025 సంవత్సరం నూతన క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు సమాజం పట్ల, కుటుంబ సభ్యుల పట్ల, తోటి వారి పట్ల బాధ్యతతో మెలిగేలా ఉండేలా ఉపాధ్యాయులు తప్పనిసరిగా పాఠ్యాంశాల బోధనతో పాటు సమాజం పట్ల అవగాహన కల్పించడం కూడా ప్రస్తుత తరుణంలో ఎంతో ఆవశ్యకత ఉందని కలెక్టర్ ఉపాధ్యాయులకు గుర్తు చేశారు. తద్వారా విద్యార్థులు ఉన్నత స్థాయికి సులువుగా చేరుకుంటారని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. విద్యార్థులకు ఏ అంశం పట్ల ఆసక్తి ఉందో అదే అంశాన్ని క్షుణ్ణంగా ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల ఉన్నతికి ప్రతి ఉపాధ్యాయుడు పాటు పడాలని, రానున్న పదవ తరగతి ఫలితాల్లో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేలా కృషి చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి, ప్రొగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ (పిఆర్టియు టిఎస్) నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బల్మూరు రామచంద్రరావు, తుమ్మల సురేందర్‌రెడ్డి,గౌరవ అధ్యక్షులు సభావత్ బిచ్చనాయక్,జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు దొడ్ల సత్యనారాయణ రెడ్డి, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పిఆర్టియు టిఎస్ రాష్ట్ర, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యువత మార్పు కోసం కృషి చేయాలి

### ■వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ గిరిధర్

**చిన్నంబావి,జనవరి 4 ప్రభాతవార్త:** గ్రామాలలో సమాజ మార్పు కోసం యువత పనిచేయాలని, దేశానికి పట్టుకొమ్మలుగా గ్రామీణ యువత నిరంతరం కృషి చేయాలని అప్పుడే సమా జంలో సామాజిక అంతరాలు తొలగి గ్రామాల అభివృద్ధి లోకి వస్తాయని వనపర్తి జిల్లా సూపరింటెండెంట్ రావుల గిరిధర్ అన్నారు. శనివారం చిన్నంబావి మండల పరిధిలోని వెల్టూరు గ్రామంలో కెఎమ్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ప్రారంభోత్సవం లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కేఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ కొత్త కళ్యాణ్ కుమార్ తాను పుట్టిన గడ్డకు సేవ చేయడమే భాగ్యంగా భావించి తన తండ్రి పేరిట ట్రస్ట్ ఏర్పాటు చేసి పలు సేవా కార్యక్రమాలు చేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు. సమావేశంలో గ్రామంలో ట్రస్ట్ ఆధ్వర్యంలో చేసిన పలు సేవ, అభివృద్ధి కార్యక్రమాల గురించి పలువురు మాట్లాడారు. మండల పరిధిలోని పలు పాఠశాలల విద్యార్థులకు నోట్‌బుక్కులు, పాఠశాలలకు పలుచోట్ల విద్యా వాలంటీర్లను సొంత ఖర్చులతో ఏర్పాటు చేశారని, పలువురు వికలాంగులకు త్రీ వీలర్ అందజేయడం జరిగిందని, లక్షలాది రూపాయలు వెచ్చించి వెల్టూరు గ్రామంలో మూడు కిలోమీటర్ల మేర పైప్‌లైన్ చేయించి ప్రజల దాహార్తిని తీర్చారని, మండల పరిధిలోని పలు దేవాలయాల అభివృద్ధికి తన కెఎమ్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విరివిగా విరాళాలు అందజేశారని, అలాగే గ్రామంలో ఫిల్టర్ వాటర్ ప్లాంట్ సైతం ఏర్పాటు చేసి, యువతను ఆలోచింపజేసే శివాజీ విగ్రహాన్ని సైతం ఏర్పాటు చేశారని, ఇలా పలు కార్యక్రమాలను కొనసాగించారని కొనియాడారు. ట్రస్ట్ చైర్మన్ కళ్యాణ్ రావు మాట్లాడుతూ గ్రామాలలో యువత సహాయ సహకారాలతో మండలాన్ని అభివృద్ధి చేయడానికి తన శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. అనంతరం గ్రామంలో క్రీడా పోటీలో పాల్గొన్న యువతకుఎస్పీ గిరిధర్ చేతుల మీదుగా హెల్మెట్లను పంపిణీ చేశారు. రాష్ట్రంలో రోడ్డు భద్రత వారోత్సవాలు ప్రారంభమయ్యాయని అందులో భాగంగా ప్రతి ఒక్కరు భద్రతలను పాటించి, హెల్మెట్ ధరించి టు వీలర్ వాహనాలను నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ మద్దెల కృష్ణయ్య,ఎస్పై మూల్లెజగన్మోహన్, కాంగ్రెస్‌సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, బీచుపల్లి యాదవ్, ఈదన్న, మాజీ సర్పంచ్‌లు పల్లె మధు, ఆకుల నారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుచంద్రశేఖర్ యాదవ్,చిదంబర్ రెడ్డి, ఆకుల వెంకటేష్, మద్దిలేటి,యూత్‌కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, జగదీష్, ధర్మేందర్,శివ మల్లయ్య,బాలకృష్ణ, బిచ్చన్న, తేజ రెడ్డి, సుధాకర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, రైతు కమిటీ నాయకులు శ్రీనివాసులు, మండల ఎంఈఓ ,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఆన్లైన్ నమోదు ప్రక్రియ : ఎంపీడీవో

**నవాబ్‌పేట, జనవరి4 ప్రభాతవార్త:** ఇందిరమ్మ ఇండ్లను పేద బలహీన వర్గాలకు చెందిన ప్రజలకు మొదటి విడతగా లబ్దిదారులను గుర్తించి అర్హులైన వారికి ఎంపిక చేసి పంపిస్తామని మండల పరిధిలోని దయాపంతులపల్లి హజిలాపూర్ కొండాపూర్ రుద్రారం యన్మంగండ్ల గ్రామాలలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల స్థలాలను శనివారం ఎంపీడీవో జయరాం నాయక్, ఏపీఓ జ్యోతి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాంచంద్రయ్య సమక్షంలో నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులను గుర్తించి ఆన్లైన్లో నమోదు చేసే విధానాన్ని రెండో సారి సూపర్ చెకప్ అని అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఆన్లైన్ విధానంతో సరైన లబ్ధి దారులకు న్యాయం చేయాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రెండో సారి సూపర్ చెకప్ పరిశీలించడం జరుగుతుందిఅని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసంచేపట్టిన సర్వే ఇళ్లస్థలాల కేటాయింపు విషయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.అర్హులైన వారికి ఇండ్ల నిర్మాణం కోసం ఐదు లక్షలరూపాయలఅంచనాలతో నిర్మాణం చేసుకోవాలని తెలిపారు. కొండాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో జయరాం నాయక్ లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు సుష్మ సాయి కృష్ణ చంద్రశేఖర్ కృష్ణయ్య ఆయా గ్రామాల పంచాయతీ సిబ్బంది నాయకులు తదితరులు ఉన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**అయిజ జనవరి 4 ప్రభాతవార్త:** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని శ్రీశ్రీశ్రీ తిక్క వీరేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో పట్టణ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అయిజ ప్రీమియర్ లీగ్ సీజన్ 09 నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా శనివారం రెండవ రోజు మండల ప్రింట్, ఎలకమీడియా బృందం ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వాహకులు మాట్లాడుతూ మండల మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు సంకాపురం రాముడు, అయిజ మున్సిపల్ కౌన్సిలర్ సీఎం సురేష్‌ల సహకారంతో టోర్నమెంటును నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు నవదీప్, కరాటే వేణు, బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షుడు మాల మల్లికార్జున్, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర పరిశ్రమల శాఖ డైరెక్టర్‌ను కలిసిన అన్నాసాగర్ గ్రామస్తులు

**నారాయణపేట టౌన్, జనవరి 4 ప్రభాతవార్త:** పీఎం విశ్వకర్మ యోజన పథకం అమలు జిల్లాలో దరఖాస్తు చేసుకున్న వారి సమస్యల పై శనివారం రాష్ట్ర పరిశ్రమల శాఖ డైరెక్టర్ మధుకర్‌బాబును అన్నాసాగర్ గ్రామస్తులు కలిసి వినతి పత్రం సమర్పించారు. వివిధ చేతి వృత్తుల కింద పీఎం విశ్వకర్మ యోజన పథకంలో సంవత్సరం క్రితం దరఖాస్తు చేసుకున్న కొంతమందికి మాత్రమే ట్రైనింగ్ సర్టిఫికెట్లు రావడం జరిగింది. ఇంకా చాలా మంది దరఖాస్తు దారులకు రాలేదని ట్రైనింగ్ సర్టిఫికెట్లు పొందిదాదాపు రెండు నెలలు కావస్తున్నా ఇంతవరకు మాకు ఏ అధికారి నుండి ఎలాంటి సమాచారం రావడం లేదు. ట్రైనింగ్ సెంటర్ల విషయాలు కూడా తెలియడం లేదన్నారు. నారాయణపేట జిల్లాలో ట్రైనింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాలని అలాగే జిల్లాకు సీఎం విశ్వకర్మ యోజన కు ఒక స్పెషల్ ఆఫీసర్‌ని ఏర్పాటు చేయాలని కోరగా అందుకు ఈ పరిశ్రమల శాఖ రాష్ట్ర డైరెక్టర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. వినతి పత్రం అందించిన వారిలో మెన్స్ రైట్స్ అసోసియేషన్ ఫౌండర్ మోహన్ రాజ్, నాగేందర్ గౌడ్, వెంకటప్ప, శ్రీనివాస్ నరేష్, తదితరులు ఉన్నారు.

## పేట అభివృద్ధిలో లలితబాయి సేవలు చిరస్మరణీయం

**నారాయణపేట టౌన్, జనవరి4 ప్రభాతవార్త:** దివంగత మున్సిపల్ మాజీ చైర్మన్ లలిత బాయి నామాజీ నారాయణపేట పట్టణ అభివృద్ధిలో ఆమె సేవలు చిరస్మరణీయమని బిజెపి రాష్ట్ర నాయకుడు కే.రతన్ పాండు రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు పగడాకుల శ్రీనివాసులు అన్నారు. శనివారం లలిత బాయి నామజీ స్వగృహంలో 18వ వర్ధంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించి 2 నిమిషాలుమౌనం పాటించారు. అనంతరం వారు మాట్లాడుతూ లలిత బాయి చేర్ పర్సన్ హయాం లో పేట ప్రగతి తో పాటు బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేసి న మహోన్నత నాయకురాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి పట్టణ అధ్యక్షులు మిర్చి వెంకటయ్య మున్సిపల్ కౌన్స్ లర్ రఘు రమేష్, రఘువీర్ యాదవ్ కుంటి మారి నర్సింహు లు,సత్య యాదవ్ రఘు రామయ్య గౌడ్ సిద్ధి వెంక ట్రాములు,లక్ష్మి శ్యామ్ సుందర్ గౌడ్, రాము, ఆశప్ప, కమలపూర్ శ్రీనివాస్, చలపతి, పాండు, సూర్యకాంత్ నామాజీ, గోపాల్, నక్క సత్య నారాయణ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల భవన పునరుద్ధరణ

(మొదటి పేజీ తరువాయి)

ప్రైమరీ స్కూల్ ను పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేపట్టి పునరుద్ధరణ చేసి విద్యార్థులకు కావాల్సిన మౌలిక వసతుల కోసం 40 లక్షలకు పైగా నిధులు కేటాయించి వాటి పనులను పూర్తి చేసి గదుల పునరుద్ధరణ శరవేగంగా అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ నెల 6 తేదీ సోమవారం నాడు ఉదయం పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమం మంత్రిజూపల్లి చేతుల మీదుగాఘనంగా నిర్వహించడం జరుగుతుందని రత్నగిరి ఫౌండేషన్ కన్వీనర్ కేటూరి ధర్మ తేజ తెలిపారు. ప్రారంభోత్సవ ఏర్పాట్లపై ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల, జిల్లా విద్యాధికారులతో గ్రామ మాజీ సర్పంచ్ మండల సీనియర్‌నాయకులు ఇమ్మిడి శెట్టి వెంకటస్వామి, రత్నగిరి ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మతేజ, గ్రామ నాయకులతో కలిసి సమావేశమై కార్యక్రమ ఏర్పాట్లపై చర్చించారు.ఈ సమావేశంలో ఉపాధ్యాయులు, ప్రస్తుత మాజీ ప్రజాప్రతినిధులు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రతినిధులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రభాకర్,తహశిల్దార్ రహమాన్,డిప్యుటీ తహశిల్దార్ గీత,విద్యుత్ డీఈఈ,ఏఈ,ఎంఈఓ ఉషారాణి ఇతర అధికారులతో పాటు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్,మాజీ ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రేకులపాటి భూపతిరెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి లిక్కి విజయ్‌డౌడ్‌లతో పాటు ఇతర కాంగ్రెస్ నాయకులు నర్సింహ్మారెడ్డి,హరియానాయక్, గోవర్ధన్ గౌడ్,దెంది లక్ష్మికాంత్‌రెడ్డి, బోరింగ్ నర్సింహులు,గడ్డం ఎల్లప్ప, టీవీ రెడ్డి,బజారు పరుశురాం, మాజీ ఎంపిటీసీ పుల్లయ్య, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే జీఎంఆర్ మండలం లోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి,షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.

## హెల్మెట్ లేకుంటే కలెక్టరేట్లోకి.. ద్విచక్ర వాహనానికి నో ఎంట్రీ

(మొదటి పేజీ తరువాయి)

ద్విచక్ర వాహనాలు హెల్మెట్ లేకుంటే కలెక్టరేట్‌లోకి అనుమతులు లేదని కలెక్టర్‌స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు. అవసరమైతే కలెక్టరేట్ కార్యాలయ గేటు వద్ద హెల్మెట్లను అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేయాలని ద్విచక్రవాహనదారులు హెల్మెట్‌లేకుంటే అక్కడే కొనుగోలు చేసేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రవాణా శాఖ అధికారి చిన్న బాలు, డిఈఓ ఏ.రమేష్ కుమార్, ఆర్‌అండ్ బి ఈఈ, వివిధ శాఖల అధికారులు, ట్రాఫిక్ పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఒత్తిడిని అధిగమించాలి

(మొదటి పేజీ తరువాయి)

పోలీసులు తమ ఒత్తిడి అనుభవాలను పంచుకున్నారు. సైకాలజిస్ట్ డాక్టర్ పి.లక్ష్మణ్ వారిసందేహాలకు సమాధానాలు ఇచ్చి, వారికి సరైన మార్గనిర్దేశం అందించారు. ఈ కార్యక్రమం ద్వారా పోలీసులు తమ ఉద్యోగ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడానికి అవసరమైన మానసిక ప్రాబల్యాన్ని పొందారు. ఒత్తిడి వల్ల కలిగే శారీరక, మానసిక సమస్యల పరిష్కారానికి సరళమైన, ఫలవంతమైన మార్గాలను తెలుసుకున్నారు. పోలీసు శిక్షణ కేంద్రం వేదికగా నిర్వహించిన ఈ కార్యక్రమం సిబ్బందిలో కొత్త ఉత్సాహాన్ని నింపింది.ఈ కార్యక్రమం వల్ల వారు తమ విధులపట్ల మరింత ఆత్మవిశ్వాసం కలిగి, ఒత్తిడి నిర్వహణపట్ల అవగాహనపెంచుకున్నారని తెలిపారు.ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించి నందుకు సిబ్బంది అందరూ ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమనులో అదనపు ఎస్పీ రాములు, ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, వర్టికల్ డీఎస్పీ సుదర్శన్, డిటిసి ఇన్స్పెక్టర్ రవి, ఆర్ఐ కృష్ణయ్య, నాగేశ్, రవి, రమేశ్, ఐటి కోర్ టీం రాఘవేందర్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడలతో ప్రత్యేక గుర్తింపు

**మక్తల్, జనవరి 4 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ తమ విద్యార్థి దశ నుంచే క్రీడల్లో విశేషంగా రాణించడం ద్వారా సమాజంలో ప్రత్యేక గుర్తింపుతో పాటు భవిష్యత్తు బంగారుమయం చేసుకోవచ్చని డివైఎస్ఓ వెంకటేష్ శెట్టి, సైక్లింగ్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం అన్నారు. జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ సైక్లింగ్ పోటీలను శనివారం మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్‌లో వారు జెండా ఊపి ప్రారంభించారు.ఈ పోటీలలో14 సంవత్సరాల్లోపు, 17 సంవత్సరాల్లోపు,19 సంవత్సరాల్లోపు బాలబాలికల విభాగాల్లో నిర్వహిస్తున్న ఈ పోటీలలో గెలుపొంది ప్రథమ, ద్వితీయ స్థానాల్లో గెలుపొందిన బాల బాలికలను ఈనెల 6 నుండి 8 వరకు హైదరాబాద్ కీసరలో జరుగు రాష్ట్రస్థాయి పోటీలకు పంపడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పీడీలు విష్ణువర్ధన్, నరేష్, ఈశ్వర్, మీనా కుమారి, రాకేష్, విద్యాసాగర్, లావణ్య, బి. దీప, రమేష్ కుమార్, శ్రీలత, స్వాతి, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**మక్తల్, జనవరి 4 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిఐటియు జిల్లా కో కన్వీనర్ గోవిందరాజు డిమాండ్ చేశారు. మక్తల్ మున్సిపల్ కార్యాలయం వద్ద శనివారం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికుల సమస్యలపై ధర్నా చేపట్టారు. మున్సిపల్ కార్మికులకు కనీస వేతనంగా రూ.26వేలను అందించడంతో పాటు ఉద్యోగ భద్రత, ప్రమాద బీమా, పిఎఫ్, ఈఎస్ఐ సదుపాయాలను కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్నిమున్సిపల్ అధికారులకు అందజేశారు. కార్యక్రమంలో జాకీర్ హుస్సేన్, మూర్తి, వెంకటగిరి, మారెప్ప, కురుమూర్తి, రాఘవరెడ్డి, అమర్, అనిత,రాజు, ఆనంద్ కుమార్, షరీఫ్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

### మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి

**ఆత్మకూరు జనవరి 4 ప్రభాతవార్త:** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణ సమీపంలోని మల్లాపురం వెంకటేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి అన్నారు. శనివారం సాయంత్రం మల్లాపురం లోని వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం రోజు వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవానికి ఎమ్మెల్యే దంపతులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయం నుండి ఆత్మకూరు పట్టణము వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలంటే ఆలయ పూజారులు పట్టణ ప్రముఖులు ఎమ్మెల్యేలకు విజ్ఞప్తి చేయగా త్వరలోనే రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసి అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఆలయ అభివృద్ధి కోసం పట్టణ ప్రముఖులు కమిటీగా ఏర్పడి ఆలయ అభివృద్ధి కొనసాగించాలని ఆయన సూచించారు. ప్రజలు భక్తి భావం పెంపొందించుకొని స్నేహభావంగా మెలిగి సుఖశాంతులతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లుగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తెలిపారు. అనంతరం ఆలయ పూజారులు ఎమ్మెల్యే దంపతులకు శాలువా కప్పి సన్మానం నిర్వహించి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మొగిలి గంగాధర్ గౌడ్, మక్తల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తులసిరాజుయాదవ్,కాంగ్రెస్ నాయకులు రహమతుల్లా ,శ్రీనివాసులు,నాగేష్,దామోదర్,వెంకటన్న,ఎస్.టి.డి.శ్రీనివాసులు తదితరులతోపాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.